సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

### సోమవారం మార్చి 24న

# కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్

**-కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యలు పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమం మార్చి 24వతేదీ సోమ వారం యధావిధిగా కలక్టరేట్, డివిజన్, మండలకేంద్రంలో, మునిసపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ , మండల కేంద్రంలో ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు , జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హజరు కావాలని స్పష్టం చేశారు.

# క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి

# అవగాహన కల్పించాలి..

**-ఎమ్మెల్సీ రవీంద్రనాథ్‌తో కలిసి**
**క్షయ నివారణ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్**




**పెరవలి, మేజర్‌న్యూస్ :** క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని రాష్ట్ర పర్యాటక సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.మార్చి 23వతేదీ ఆదివారంపెరవలిఎంపీడీవో కార్యాలయం లో జరిగిన పెరవలి మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ మార్చి 24వ తేదీ జరగబోవు ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవంగూర్చి సభనుఉద్దేశించి ముందు గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖవారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పలువురు క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికఆహార పదార్థాలను అందజేసిన అనంతరం క్షయ వ్యాధి పూర్తిగా నయం అవుతుంది అనే పోస్టర్‌ని సభలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్, సభకు అధ్యక్షత వహించిన పెరవలి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి సునీల్ వినయ్, ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణ, తాసిల్దార్ డి అచ్యుత కుమారి ఇతర వైద్య సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పెరవలి మండలంలో ఒక క్షయ వ్యాధి కేసు కూడా నమోదు అవ్వని గ్రామాల ఆరోగ్య మరియు వైద్య సిబ్బందికి మెమొంటో మరియు మెమోని అందచేసి అభినందించారు. ఈకార్యక్రమం లో పెరవలి మండల అధికారులు అనధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ నిర్ధారణకు

# పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వండి

**నిజాన్ని దాసే ప్రయత్నం దాచే ప్రయత్నం చేస్తే సహించేది లేదు - ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** బలబద్రపురం గ్రామం లోని క్యాన్సర్ నిర్ధారణ కోసం జరుగుతున్న సర్వే సంతృప్తికరంగా లేదని, ఇంటింటికి తిరిగి పూర్తి స్థాయిలో వ్యాధినిర్ధారణ జరపలేదని, అధికారులు కారణాలు దాచిపెట్టి, పరిస్థితి తీవ్రతను తగ్గించడానికి ప్రయత్నంచేస్తే సహించేది లేదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.క్యాన్సర్‌నిర్ధారణకోసంసర్వే జరుపుతున్న వైద్య అధికారులను ఎమ్మెల్యే కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్తి స్థాయి నివేదికలు వచ్చే వరకు అధికారులు నిర్ణయానికి రావద్దని, సరైన విధానంలో నిర్ధారణ జరపకుండా నివేదికలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వాన్ని తప్పు దారి పట్టించడం జరుగుతుందని అన్నారు. క్యాన్సర్ ప్రమాదం గురించి అసెంబ్లీలో లేవనెత్తడం తదనుగుణంగా ముఖ్యమంత్రి కార్యా లయం,ఆరోగ్యశాఖామంత్రిస్పందించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెడికల్ టీమ్‌లు ఇక్కడకు వచ్చి ఇంటింటి సర్వే చేస్తున్నారని అన్నారు. జిల్లా హెల్త్అధికారులు ఇక్కడ 6కేసులు మాత్రమే ఉన్నా యని కమీషనర్ హెల్త్‌కి సమాచారం ఇవ్వడం,వారు నాకు ఫోన్ చేసినపుడు అధికారులు పీహెచ్ సిల సమాచారం మాత్రమే చెపుతున్నారని అన్నారు.నిన్న సర్వే జరిగిన తీరు లోపభూయిష్టంగా ఉందని, సామాన్యులకు అర్థం కాని ప్రశ్నలు అడగటం వలన ఏం ఉపయోగం లేదనీ. నిన్న వైద్యాధికారులు పూర్తిగా గ్రామంలోకి వెళ్ళలేదనీ, ఆంకాలజిస్టుల సపోర్టు లేకుండా మెడికల్ స్టాప్ ఎంతమందికి వ్యాధి ఉందో నిర్ధారించగలర అని అన్నారు. నిన్న రాత్రి ప్రభుత్వం ఉన్నత స్థాయి

- తరువాయి 2లో..

## అధికారులు నిష్పక్షపాతంగా పనిచేస్తూ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలు చూడకూడదు..

**-శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్**




**పెరవలి,మేజర్‌న్యూస్ :** అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని వివిధ పథకాలలో లబ్ధిదారుల ఎంపికలో రాజకీయలు చూడకూడదని, అర్హతే ముఖ్య ప్రామాణికం కావాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు. మార్చి 23వ తేదీ ఆదివారం పెరవలి మండల సర్వసభ్య సమావేశంలోపాల్గొన్న శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ మండల,జిల్లాఅధికారులకు ప్రజల సమస్యపై ఏవిధంగాస్పందించాలో తెలియచేశారు. పెరవలి మండలం లోని ప్రాథమిక హెల్త్ సెంటర్‌లో ఇన్సులిన్, బీపీ మాత్రలు పాము కాటుకు కుక్క కాటుకు వేసే వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులనుఆదేశించారు.ప్రభుత్వమహిళాఉద్యోగులకు విధినిర్వహణ లో ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ చూసుకోవాలని సూచించారు .రాబోయే వేసవి దృష్టిలో పెట్టుకుని పెరవలి మండలంలోని ఏ ఒక్క గ్రామంలో కూడా మంచినీటికి కొరత

- తరువాయి 2లో..

## రుషికొండ బీచ్‌కు 'బ్లూఫ్లాగ్' ధ్రువీకరణ

## పునరుద్ధరణపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం



- -'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపిన మంత్రి దుర్గేష్
- -ప్రోత్సహించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్
- -రాష్ట్రంలో మరికొన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** విశాఖలోని రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ పునరుద్ధరణపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ గుర్తింపు పునరుద్ధరణపై అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ కోసం పర్యాటక శాఖ అధికారుల కృషిని, విశాఖ కలెక్టర్ హరేంద్రీ ప్రసాద్ చొరవను, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీస్, అటవీ శాఖల అధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ పునరుద్ధరణకు ప్రోత్సహించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతదేశంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన మొదటి ఎనిమిది బీచ్‌లలో రుషికొండ ఒకటని తెలిపిన మంత్రి దుర్గేష్ నిరంతరం రుషికొండ బీచ్‌లో భద్రతా ప్రణాళిక, పర్యావరణం, ట్రాఫిక్, నీటిశుద్ధి, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా

- తరువాయి 2లో..



## నేడు పిఠాపురం పాడా కార్యాలయంలో పీజీ ఆర్ఎస్

**-పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈనెల 24న పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద గల పాడా కార్యాలయంలో... ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికిపిఠాపురంనియోజకవర్గ డివిజనల్, మండలస్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని పాడా పీడీ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

# 7870 రూపాయలతో ఎలా బ్రతకాలి

**- తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ డ్రైవర్ల ఆందోళన**
**- కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్**




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు ఆదివారం ఉదయం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో-కన్వీనర్ పలివెల వీరబాబు, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్ సాయికుమార్ మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను 2015లో నాడు అధికారంలో ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. హాస్పటల్లో డెలివరీ అయిన బాలింతను అలాగే పసిబిడ్డను క్షేమంగా హాస్పటల్ నుంచి తమ ఇంటికి సురక్షితంగా చేర్చడం కోసం ఈ పథకాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ఈపథకం తీసుకురావడం ద్వారా ఈ వాహనాలపై పనిచేయడానికి డ్రైవర్లుకు ఉపాధి దొరికిందని అయితే ఆనాటి నుంచి నేటివరకు చాలీచాలని జీతాలుకేవలం 7870 రూపాయలకు డ్రైవర్లు పనిచేస్తున్నారన్నారు. ఈజీతంతో ఇప్పుడు ఉన్న ధరలతో డ్రైవర్ కుటుంబాన్ని పోషించుకోవాలంటే చాలా కష్టతరమని తెలియజేశారు. ఇదే జీతంతో కాకినాడ లాంటి నగరంలో ఒక కుటుంబం అద్దె చెల్లిస్తూ తమ కుటుంబాన్ని ఎలా పోషించుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్చి 31తో తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ అనగా 102 వాహనాల యొక్క టెండర్ విధానం ముగుస్తుందని, నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా ఈ వాహనాలను నడిపే విధంగా డ్రైవర్లకు ప్రభుత్వమే జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలపై పనిచేస్తున్న డ్రైవర్లను కొన్ని సందర్భాలలో 104 వాహనాలపై డ్రైవర్లుగా కూడా ఉపయోగిస్తున్నారని, పని మాత్రం రకరకాలు చెబుతూ వేతనం వరకు వచ్చేటప్పటికి ఏరకమైన పెంపుదలలేకుండా అదేవేతనానికి పనులు చేయించుకుంటున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 102 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలపై పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో వీరి సమస్యలపై మరింత ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి సిద్ధపడతామని ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన డ్రైవర్లు యూనియన్ సెక్రటరీ వి.మల్లికార్జున్, ట్రెజరర్ బి.చిన్నబాబు, కమిటీ సభ్యులు కే.నగేష్, వీ.సుకుమార్, పి.శంకర్, జి.బి.డి.ప్రసాద్, ఎం.రమణ, వై.అప్పలరాజు, పి.రామ్మోహన్, కే.విజయ్ కుమార్, కే.ప్రసాద్, జి.నరేష్, ఎస్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్ధాల వినియోగానికి దూరంగా ఉండాలి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మత్తుపదార్ధాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని మానసిక వైద్య నిపుణులు డా.వరప్రసాద్ పేర్కొన్నారు. రంగారాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.డీఎస్వీఎల్ నరసింహం ఆదేశానుసారం డిఎఫ్ఏపీ నోడల్ అధికారి, మానసిక వైద్యులు డా.వర ప్రసాద్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వ్యతిరేక అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డా.శశి ప్రారంభించగా 300 కు పైగా రంగరాయ వైద్య మరియు నర్సింగ్ విద్యార్థినీ విద్యార్థులు కళాశాల ప్రాంగణం నుంచి ర్యాలీగా బయలు దేరి వివిధ అవగాహనా నినాదాలు ప్రదర్శిస్తూ భానుగుడి జంక్షన్‌కు చేరుకున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. సౌమ్య మరియు నర్సింగ్ కాలేజీ అధ్యపకురాలు మాధవి పర్యవేక్షించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి కాలేజీ కూడా మత్తు పదార్థాలనవినియోగానికి దూరంగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా ప్రజలకి అవగాహన కలిగించే




విధంగా ఉండాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని డా. వర ప్రసాద్ తెలియచేశారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహనా సదస్సు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు , కాకినాడ ఎస్‌డిపివో ఎఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో, కాకినాడ ట్రాఫిక్-1 సిఐ ఎన్.రమేష్, ట్రాఫిక్ ఎస్సైలు ఎ.బాలాజీ, సిహెచ్.కిషోర్ కుమార్ మరియు సిబ్బంది కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ నందు ఆటో డ్రైవర్స్‌కు, ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన,కొత్త ట్రాఫిక్ జరిమానాలపైన, ఎన్‌హెచ్‌ఆర్‌సీ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనా కల్పించు నిమిత్తం బాలాజీ చెరువు సెంటర్ వద్ద ఉన్న ఆటో స్టాండ్ వద్దకు వెళ్లి సదరు ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఆటోల యొక్క రికార్డ్స్ తనిఖీ చేయడం అయినది.

సదరు తనిఖీలలో భాగముగా ఆటో నడుపు సమయంలో ఆటో డ్రైవర్స్ ఖచ్చితముగా యూనిఫారం ధరించవలెనని, ఆటో డ్రైవర్ తమ కూడా లైసెన్స్, వాహనము యొక్క రికార్డ్స్ అయిన రిజిస్ట్రేషన్, ఫిట్నెస్, పొల్యూషన్, ఇన్సూరెన్సు సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని, వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించడం జరిగినది. అతివేగం అనర్థదాయకమని, సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, ఆటో డ్రైవర్ లు పరిమితికి మించి స్కూల్ పిల్లలను, పాసెంజర్స్‌ను ఆటోలో తీసుకుని వెళ్ళరాదని, ఆలా తీసుకుని వెళ్లిన యెడల కొత్త ఎంవి యాక్ట్ చట్ట ప్రకారం భారీ జరిమానాలు విధించబడునని తెలియజేయడం జరిగినది. జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) గురించి కూడా అవగాహనా కల్పించడం జరిగినది. తదుపరి సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్, డిజిటల్ అరెస్టు, 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి అవగాహన కల్పించారు.

## పున్నపు బూరయ్య మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

**- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** రావులపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ టి.యన్.టి.యు.సి.అధ్యక్షుడు పున్నపు సూర్యనారాయణ (బూరయ్య) మృతి తెలుగు దేశం పార్టీకి తీరని లోటని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బూరయ్య మృతి వార్త తెలుసుకున్న సత్యానందరావు హుటాహుటిన బూరయ్య స్వగృహానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి త్రీవర ద్రిగ్భాందిని వ్యక్తం చేశారు. బూరయ్య కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి ఆయన ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి వెంకటస్వామి, గుత్తుల పట్టాభిరామారావు, కాసా విజయసాగర్, కంటంశెట్టి శ్రీనివాసరావు, నందం వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 6వ దఫా సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ గుడారిగుంటలో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల ఆరుగురుకి 11 లక్షల 97వేల 673 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్‌లను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు చంపతి సత్యవతి, కంటిపూడి వెంకట రత్నం, చిక్కాల రాజేశ్వరి, పెంకే వరలక్ష్మి, దేవిశెట్టి వెంకటేష్ లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నా కూడా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం

**- సండే స్టోరీ టైం'**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, కాకినాడ వివేకానంద పార్క్ లోని గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఆదివారం నాడు చదవటం మాకిష్టం - సండే స్టోరీ టైం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కథలను చదివించడం, కథలు చెప్పడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని పి.త్రిషమాదురి పంచతంత్ర కదలు, యం.షణ్ముఖ శ్రీనివాస్ ఆకాశ విజయ రహస్యాలు అనే పుస్తకములను చదివించడం జరిగింది. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీనివాసరావు విద్యార్థులు పాఠశాల పుస్తకాలతో బాటు గ్రంథాలయంలో గల పుస్తకాలను చదవటం ద్వారా విజ్ఞానవంతులు కావచ్చునని విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది.

# అడవిపై మీద అధికారం ఆదివాసీలకే ఉండాలి

– ఆదివాసీ జెఏసి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అటవీ ప్రాంతం మీద అధికారం ఆదివాసీలకే ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి డిమాండ్ చేసింది. ఆదివారం రంపచోడవరం డివిజన్ పరిధిలోని మారేడుమిల్లి మండలం దేవరపల్లిలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం జిల్లా కన్వీనర్ రామారావు దొర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అటవీశాఖ ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నాయని, అవసరాలు నిమిత్తం వంట చెరకు అటవీ ప్రాంతం నుండి తెచ్చుకున్నా అటవీ చెక్ పోస్టులు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని, కాల్వలో ఇసుక తెచ్చుకుంటే కాసులు అడుగుతున్నారు, లేదంటే కేసులు పెడుతున్నారని, మన్యంలో టూరిజం పేరుతో రిసార్ట్స్ కట్టి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుస్తున్నాయని, మారేడుమిల్లి అటవీ ప్రాంతాన్ని అభయారణ్యంగా ప్రకటించడంవల్ల ఈ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలు నిర్వాసితులౌతారని, పోలవరం నిర్వాసితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో పీసా చట్టం ప్రకారం గ్రామసభ తీర్మానమే అత్యున్నతమైనదని పేర్కొన్నారు. పీసా చట్టం పార్లమెంట్‌తో సమానమని, భూబదాయింపు నిషేధ చట్టం ప్రకారం ప్రభుత్వం కూడా నాన్ ట్రైబల్ అని సమత జడ్జిమెంట్ లో సుప్రీం కోర్టు చెప్పిన విషయం గుర్తు చేసారు. ఆదివాసీలకు కావాల్సిన వాటిని పీసా చట్టం ప్రకారం గ్రామసభలో తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, మొట్టడం రాజబాబు, బంగారు వెంకటేశ్వర్లు, తెల్లం శేఖర్, జాతీయ కమిటీ సలహాదారు పొడియం పండుదొర, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కాగల శ్రీనివాస్, కొర్ర మల్లేశ్వరరావు, సురేష్, కేశవ్, పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, మట్ల కృష్ణారెడ్డి, కారం రామన్న దొర, సర్పంచ్ వెలుగూరి లచ్చిరెడ్డి, మాజీ ఎంపిటీసీ కానెం విజయలక్ష్మి, కత్తుల వెంకటరమణారెడ్డి, శారపు రాజన్న దొర, కత్తుల రత్నారెడ్డి, ఆదివాసి జేఏసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చవలం శుభ కృష్ణ దొర, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వరప్రసాద్ దొర, కారం శంకురమ్మ, శీలం కృష్ణ, చవలం పద్మావతి, పొడియం లక్ష్మణ్, సోడే రాఘవయ్య, భద్రాచలం దుర్గారెడ్డి, కత్తుల ఆది రెడ్డి, కుంజం అగ్గి దొర తదితరులు పాల్గొన్నారు.

# అలయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ అవార్డు అందుకున్న డాక్టర్ చప్పిడి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ దక్షిణ భారత కౌన్సిల్ సమావేశం మరియు అవార్డ్స్ ఫంక్షన్ చెన్నై సవేరా హొటల్‌లో జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ చప్పిడి చేసిన సేవలకు గుర్తింపుగా దక్షిణ భారత కౌన్సిల్ చైర్మన్ రాజేంద్రన్ చేతుల మీదుగ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ప్రశంస పత్రము, అవార్డు తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ చెప్పిడి వెంకటేశ్వర రావుకు పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు తిరుపతి రాజు,కోడూరు రంగారావు, మాటూరు శిరీష, అలయన్స్ డైరెక్టర్స్ తదితరులు అభినందనలు తెలియజేశారు.



# ఎమ్మెల్యే కొండబాబుకు సంత చెరువు పార్క్ వాకర్స్ క్లబ్ వినతి పత్రం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యానికి సంత చెరువు పార్కు ఎంతో దోహదం చేస్తోందని, 27వ వార్డు నుండి 37వ వార్డు వరకు ప్రజలు అందరూ ఆరోగ్యమే మహాభాగ్యం అని సంత చెరువు పార్కుకు వాకింగ్ చేయుటకు వస్తున్నారని, ఈ నేపథ్యంలో పార్కుకు సంబంధించి కొన్ని సదుపాయాల కల్పన కోరుతూ సంత చెరువు పార్క్ వాకర్స్ క్లబ్ వారు కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబుకు వినతిపత్రం సమర్పించారు. మధ్యకాలంలో పార్కులో మరమ్మత్తులు చేయకపోవటం వల్ల వాకింగ్ చేయుటకు ట్రాక్ పాడైనది, మహిళలు వృద్ధులు పిల్లలు వాకింగ్ ట్రాక్ సమాంతరంగా లేకపోవడం వలన నడవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. పార్కులో సరైన లైటింగ్ లేకపోవడంతో రాత్రులు అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నవి, చెత్తాచెదారంతో దుర్వాసన రావడంవల్ల వాకింగ్‌కి వచ్చే వారికి ఇబ్బందిగా పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం సంత చెరువు పార్క్‌కి ఆనుకొని ఉన్న జ్యోతుల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ నిమిత్తం అక్కడున్న బాత్రూంలను తొలగించినారు కావున మరుగుదొడ్లు లేక వాకింగ్ కి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మహిళలు పార్కులో యోగా చేసుకొనుటకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వాకింగ్ ట్రాక్ సమాంతరంగా చేయాలని, పార్కులో మరుగుదొడ్లు నిర్మాణం చేయాలని, పార్కులో అన్ని లైట్లు సక్రమంగా వెలుతురు వచ్చే విధంగా చూడాలని, పార్కులో రక్షణ నిమిత్తం కెమెరాలను ఏర్పాటు చేయాలని, పార్కులో ఏర్పాటు చేసిన జిమ్ యంత్రాలను మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని, మహిళలకు యోగా చేసుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, అవకాశం ఉంటే చిన్నపిల్లలు, మహిళలు రక్షణ కొరకు మహిళ కానిస్టేబుల్‌ని ఏర్పాటు చేయించాలని, మొక్కలు సంరక్షణ కొరకు నీటి సదుపాయము కొరకు తగిన చర్య తీసుకోవాలని కోరారు. సాయిబాబా గుడి ప్రక్కన నుంచి సంత చెరువు పార్కులోకి వెళ్ళటానికి దారి, జ్యోతుల మార్కెట్ ప్రక్కన వాయువ్య మూల నుండి తూర్పు వైపుకు సంత చెరువు పార్కులోకి దారి ఉండేదని, ఈ మధ్యకాలంలో రెండు మార్గాలు కూడా అన్యాక్రాంతమైనవని, దయచేసి ఆ రెండు మార్గాలు కూడా వాడుకులోకి తీయించవలసిందిగా కోరారు. ఈ మేరకు కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబుకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.వెంకటేశ్వరరావు, చెక్క రమేష్, గొల్లపల్లి శివ,చెల్లూరి సత్యనారాయణ, గ్రంధి సురేష్, నాయుడు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం శ్రీస్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరథోత్సవ సేవలో వేదపండితులు, ఆలయఅర్చకులు,అర్చకులు, దేవస్థానం ఈవో వి.సుబ్బారావు దంపతులు,ఏఈఓ కొండలరావు,పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు,ఆలయ సూపరిడెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్, పిఆర్ఓ విభాగం తలుపులయ్య,గణపతి, దేవస్థానం అధికారులు,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్థంతి..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని స్థానిక లారీ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశం కోసం బ్రిటిష్ వాళ్ళ చేతిలో ఉరి తీయబడ్డారని ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని పోరాటం ద్వారా తమ హక్కులు సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

భగత్ సింగ్ 1907 సెప్టెంబర్28 నా లాహోర్ జిల్లాలో జన్మించారని అలాగే1931 మార్చి 23 న ఉరి తీయబడ్డారని దేశం కోసం పోరాటాల ద్వారా బ్రిటిష్ వారిని ఎదిరించిన భగత్ సింగ్ ప్రజల హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు దంగేటి వేణుబాబు కడలి సత్యనారాయణ కోసి వసంత కుమార్ దొండపాడు నాగేశ్వరరావు గంగిరెడ్ల సత్తిబాబు పెనగాడ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఉరుములు, మెరుపులతో వర్షాలు



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడ్డాయి. ఈ ఏడాది జనవరి తర్వాత పడిన వర్షం ఇదే. ప్రస్తుతం ప్రజలు వేసవి తాపానికి అల్లాడుతున్న తరుణంలో కొద్దిపాటి వర్షం పడేటప్పటికీ భూమి ఒక్కసారిగా చల్లబడి చల్లని వాతావరణం ఏర్పడింది. ఈ కొద్దిపాటి వర్షం రైతులకు ఎంతగానోఉపయోగపడుతుందని పలుగురు సంతోషం వ్యక్తం చేశారు. పశువుల మేతకు పచ్చగడ్డి చిగురుస్తుందని అలానే ఏజెన్సీలో రైతులు వేసంగి బర్లీ పొగాకు ఈ వర్షం ఆధారం అవుతుందన్నారు. అలానేరాజవొమ్మంగి లో పురాతన చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి జాతరను పురస్కరించుకొని ప్రతి ఏడాది అమ్మవారి జాతర మహోత్సవాల జరుపుకునే ముందుమండలంలో వర్షాలు పడటం ఆనవాయితీగా వస్తుందని ప్రజల నమ్మకం.

# ముగిసిన జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్ 'సౌధా-2కె25'





కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యుసిఇకెలోని సివిల్ ఇంజనీరింగ్ (సిఈ) విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్ సౌధా-2కె25 ఆదివారం సాయంత్రంతో ముగిసింది. సివిల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు ఓఎస్‌డి & సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి.కోటేశ్వరరావుఅధ్యక్షతన నిర్వహించినఈకార్యక్రమానికి ఉప కులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు టెక్‌ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వినూత్న కార్యక్రమాలకు, నూతన ఆలోచనలకు ఇటువంటి కార్యక్రమాలు మంచి వేదికగా నిలుస్తాయన్నారు.విద్యార్థులు ఇటువంటి జాతీయస్థాయి సింపోజియంలలో పాల్గొని మేధావులతో మేథోమథనం చేయడంద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. టెక్‌ఫెస్టలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టల ద్వారా వారిలో సాంకేతికపరమైన ప్రతిభ చాలాఉందని, అటువంటివారికి పూర్వ విద్యార్థులైన పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు మార్గదర్శకులుగా నిలిస్తేఅద్భుతాలు సృష్టిస్తారన్నారు.

విద్యార్థులను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగాను,ఎంటర్‌ప్రెన్యూర్స్ గాను,భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికపరమైన కార్యక్రమాలను రూపొందిస్తామన్నారు. ప్రస్తుత సాంకేతిక పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని,వాటిని అందిపుచ్చుకుని తమ కలలను సాకారం చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్-2047, వికసిత్ ఆంధ్రప్రదేశ్-2047 మాదిరిగా వికసిత్ జెఎన్‌టియుకె-2047 అనుగుణంగా రోడ్‌మ్యాప్ తయారుచేసి 2047 సంవత్సరానికి జెఎన్‌టియుకె యూనివర్శిటీని దేశంలోని విద్యాసంస్థలకు రోల్ మోడల్‌గా నిలిపేందుకు కృషి చేయనున్నామన్నారు.

కార్యక్రమానికి ముందుగా పూర్వ విద్యార్థి మరియు రిటైర్డ్ కల్నల్ ఎం.ఎస్.ప్రభాకరరావు ఇంజనీరింగ్ విద్యార్థులు సాయుధ దళాల అధికారి కావడానికి గల అవకాశాలపై విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.త్రివిధ దళాలలోని వివిధ క్యాడర్లలోని పోస్టులు,ఖాళీలు,ఆఫీసర్ లెవెల్ పోస్టులు, ఇండియన్ మిలిటరీ అకాడమీ, డిఫెన్స్ అకాడమీ, షార్ట్ సర్వీస్ కమీషన్‌ల వివరాలు మరియు ఇతర అంశాలను వివరించారు. జెఎన్‌టియుకె నుండి ఎంతో మంది పూర్వ విద్యార్థులు త్రివిధ దళాలలో చేరి దేశానికి సేవ చేశారని,వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు దేశానికి సేవ చేసేందుకు త్రివిధ దళాలలో చేరాలని సూచించారు.అనంతరం టెక్నికల్ సింపోజియంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి, టెక్‌ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు బహుమతులు, సర్టిఫికెట్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.పి.సుబ్బారావు, సిఎస్‌ఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.జెవిఆర్.మూర్తి,పూర్వవిద్యార్థులైన కాకినాడ పోర్ట్ రిటైర్డ్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ, పారిశ్రామికవేత్త రామ్‌ప్రసాద్, ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డా.రాజ్‌కుమార్, అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్‌కో-ఆర్డినేటర్లు,జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ హబ్‌లో రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్స్ శిక్షణ

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** స్కిల్ హబ్‌లో రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సు శిక్షణ కు ఉత్సాహం ఉన్న యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చునని రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్‌లో రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్స్ శిక్షణ తీసుకొనుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వసుధ, జిల్లా నైపుణ్య సంస్థ అధికారి డాక్టర్ పి.రోహిణి తెలిపారు. శిక్షణ అనంతరం యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేయడానికి ఆఖరి తేదీ ఈనెల 31వ గా పేర్కొన్నారు. శిక్షణ వివరాలు తెలియజేస్తూ, కోర్సు పేరు రిటైల్ సేల్స్ అసోసియేట్ అని, శిక్షణ కాలం 90రోజులు ఉంటుందని, 10 తరగతి విద్యా అర్హతగా తెలిపారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, రంపచోడవరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వివరాలకు 6281618037 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని తెలియజేశారు.

# తెలుగు అసోసియేషన్ నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో గౌరీ నాయుడుకి ఘనసత్కారం



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ సంయుక్త నిర్వహణలో రాజమహేంద్రవరం ఆనం రోటరీ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన జాతీయ సదస్సుకి రాచకొండ నరసింహ శర్మ, సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, పిఠాపురం యువ రచయిత, డాక్టర్ కిలారి గౌరీ నాయుడు ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు.బోయి భీమన్న జీవితం-సాహిత్యం అనే అంశంపై ప్రత్యేక ప్రసంగం చేసి, పత్ర సమర్పణ చేశారు. జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ టీ.పార్థసారథి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, సామాజిక సేవకురాలు నరిసిపల్లి హారిక, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సత్యనారాయణ, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కత్తిమండ ప్రతాప్, బోయి భీమన్న సాహితీ ట్రస్ట్ చైర్ పర్సన్ బోయి హైమావతి, సదస్సు కోఆర్డినేటర్స్ రమావతి, ఈశ్వరి భూషణం తదితరులు గౌరీనాయుడుని ఘనంగా సత్కరించారు. ఈ జాతీయ సదస్సులో గౌరీ నాయుడు అభ్యుదయ గీతాలను కూడా ఆలపించారు. మహాకవి, కళా ప్రపూర్ణ, పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న సాహిత్యం గురించి జాతీయ సదస్సులో మాట్లాడే అరుదైన అవకాశం రావడం చాలా ఆనందాన్ని కలిగించిందని గౌరీనాయుడు పేర్కొన్నారు. బోయి భీమన్న రచించిన పాలేరు నాటకం చదివి ఎంతోమంది యువకులు పాలేరు తనం మానేసి బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారని గౌరీ నాయుడు గుర్తు చేశారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, పరిశోధన, కళా రంగాలలో గౌరీనాయుడుకి గుర్తింపు రావడం పట్ల వివిధ సాహితీ సంస్థల కార్యవర్గ సభ్యులు, కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు. పట్టణ ప్రముఖులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ సదస్సుకు ఆహ్వానించిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ కార్యవర్గ సభ్యులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పక్షులకు నీటిమడుగులు ఏర్పాటు చేసిన ఆదిత్య డిగ్రీ విద్యార్థులు

- బర్డ్ ఫీడర్స్ తయారు చేసిన విద్యార్థులను అభినందనలు
- డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో పక్షులకు నీటి ,ఆహార మడుగులను ఏర్పాటు చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. వేసవి సమీపించడం వల్ల పక్షులు నీటికి, తిండి గింజలకు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు నీటిమడుగులను తయారుచేసి పక్షులకు ఇబ్బంది కలగకుండా చేయాలని అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈఎల్ నాయుడు అన్నారు. గత నెలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, అవగాహన కల్పించి వారు తయారు చేసిన నీటిమడుగులను చెట్ల కొమ్మలకు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద జంతువులకు, పక్షులకు నీరు అందుబాటులో ఉండేలా చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి తెలిపారు. వినూత్నమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐగౌరీ ప్రియ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ట్రెజరీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక 43వ వార్డు ట్రెజరీ కాలనీ పార్కులో తొలిసారిగా ఉచిత కంటి మరియు పంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. దిలీప్ విజన్, పార్థ డెంటల్ వారిచే ట్రెజరీ కాలనీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.రాజా రాంజీ ఆధ్వర్యంలో పి. సత్యనారాయణ, పండు,వై. సత్యనారాయణ, టెంట్ హౌస్ సురేష్, కాలనీ సెక్రటరీ జి.రాజేష్ సహకారంతో జరిగినవి.ఈ కార్యక్రమం లో 43వ వార్డు మాజీ కార్పొరేటర్ జె.డి.పవన్, ప్రముఖ నాయకులు పిడకా శేషు, నవీన్, గోవిందరాజులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు గోదావరి భవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 24సోమవారం ఉదయం 10 గంటలనుండి యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లోని గోదావరి భవన్‌లో జరుగునని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాస్థాయితో పాటు డివిజన్, మండలం,మున్సిపల్ స్థాయిలో కూడా గ్రీవెన్స్ కార్యక్రమం జరుగునని కలెక్టర్ పేర్కొన్నారు.

డివిజన్ స్థాయి గ్రీవెన్స్‌కార్యక్రమం జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో జరుగుతాయని డివిజనల్ స్థాయి అధికారులు అందరూసంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయాలలో పాల్గొంటారన న్నారు.మండలస్థాయి ప్రజాసమస్యల పరిష్కారవేదిక గ్రీవెన్స్ కార్యక్రమం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహి స్తారని.. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో పాటు మండలస్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సంకల్పం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం






అన్నవరం, మేజర్ న్యూస్: భారత స్వాతంత్రోద్యమంలో కీలకమైనటువంటి ఘట్టం..స్వాతంత్ర సంగ్రామంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు రక్తం చిందించినటువంటి రోజు ఇది..యువతకి, భారత ప్రజలకి ఉత్తేజం అందించిన రోజు.. అదే రోజున, సమాజ శ్రేయస్సు కోరుతూ సంకల్పం, చేయూత, హెల్పింగ్ వింగ్స్, 24/7 ఎమర్జెన్సీ, లక్ష్య..టీమ్ అందరూ కలిసి..ఆ స్ఫూర్తితో, శ్రీ సత్యదేవ ఉచిత వైద్యశాల లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ రక్తదాన శిబిరం జరిగింది... ఎంతోమంది సకాలంలో రక్తం అందక చనిపోతున్నారని ప్రతి ఒక్కరూ రక్తాన్ని దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించాలని రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే సంకల్ప సభ్యులు పిలుపుతో రక్తదాన శిబిరానికి 64 మంది రక్తదాతలు రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నవరం చుట్టుప్రక్కల గ్రామాల యువకులు, దేవస్థానం పురోహితులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరానికి మొదటిసారి అనేకమంది వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సామాజిక సేవా సంస్థలను దేవస్థానం ఈఓ సుబ్బారావు అభినందించారు.దేవస్థానం ఆసుపత్రిలో నిర్వహించడానికి అనుమతి ఇచ్చిన దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్‌కి, కార్యనిర్వహణాధికారి సుబ్బారావుకి, దేవస్థానం ఆసుపత్రి డాక్టర్ శ్రీకాంత్‌కు సంకల్పం సంస్థ సభ్యులు యడ్ల వరప్రసాద్, శంకర్, సూరిబాబు, మహేంద్రవాడ జగదీష్, హెల్పింగ్ వింగ్స్ మణి, చేయూత శ్రీరామ్, లక్ష్య శివారెడ్డి, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థాన కాలక్షేప మండపంలో భగవద్గీత పారాయణం



పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం ఖండవిల్లి సూర్యనారాయణ మరియు విజ్ఞానానంద లహరి బృంద సభ్యుల ఆధ్వర్యంలో శ్రీమత్ భగవద్గీత 18 అధ్యాయాలు, 36 పర్యాయాల పారాయణ కార్యక్రమం ఉదయం 9 నుండి సాయంత్రం 4.30 వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

భగవద్గీ 18 అధ్యాయాల పారాయణ, కుటుంబ సత్సంగ సమ్మేళనం, ఆటలు, పాటలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## కోడి మాంసంలో పురుగులు కలకలం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోటలో పండు చికెన్ షాప్ కి శ్రీనివాస చికెన్ వారు సప్లై చేసిన కోడి మాంసం పురుగులు కలకలం రేగింది. సామర్లకోట బుధవారం సంత మార్కెట్లో గల చికెన్ షాప్‌లో సమీప కాలనీకి చెందిన వ్యక్తి చికెన్ కొనుగోలు చేసి ఇంటికి వెళ్లి కూర తయారు చేసే సమయంలో కోడి మాంసంలో పురుగులను గుర్తించారు.ఇప్పటికే బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ తినాలి అంటే పలువురు భయపడుతున్నారు. ఈ కారణంగానే ఇటీవల చికెన్ విక్రయాలు భారీగా పడిపోవడంతో వ్యాపారస్తులు సైతం తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడిప్పుడే చికెన్ కొనుగోలు చేసేందుకు పలువురు ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో తాజాగా కోడి మాంసంలో పురుగులు దర్శన్మిచ్చాయి. కొందరు వ్యాపారులు నిల్వ ఉన్న మాంసాలను విక్రయాలకు పాల్పడడం కారణంగానే పురుగులు దర్శనమిస్తున్నాయని,వ్యాపారస్తులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వారిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ బిజెపి కార్యాలయాన్ని బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ప్రారంభించారు. ఆయన పార్టీ కార్యాలయం ఆదివారం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, నూతనంగా సామర్లకోట బిజెపి పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు అధ్యక్షతన ఏర్పడిన సామర్లకోట పట్టణ బిజెపి కార్యవర్గ సమావేశం లో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు,అందరు కృషి చేయాలనీ, బూతు లెవెల్‌లో పార్టీ పథకాలను, ప్రజలవద్దకు, తీసుకెళ్లి వాటిని వివరిస్తూ,పార్టీ సంస్థగత నిర్మాణం కొరకు, ప్రతి బిజెపి కార్యకర్త నడుం బిగించాలని, పిలుపునీచ్చారు. మరియు, ఏప్రిల్ 6 వ తేదీన జరుగు బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, ప్రతి కార్యకర్త ఇంటిపైన బిజెపి జెండా ను ఆవిష్కరణ చేయాలనీ, పిలుపునిచ్చారు. అనంతరం ఈ సందర్భంగా సామర్లకోట పట్టణమునకు చెందిన ప్రస్తుత అంతర్జాతీయ మాస్టర్స్ ఎతలెట్ ( పరుగు పందెం ), యాతం నాగబాబుకు అభినందనలు తెలియజేసారు. స్కూల్ స్థాయి నుండి అంతేర్జాతీయ స్థాయి వరకు అనేక పథకాలు సాధించారు ప్రస్తుతం 2013 - 2025 వరకు వివిధ అంతేర్జాతీయ క్రీడా స్టేడియం నందు ఓపెన్ మీట్ అథ్లెటిక్స్ పరుగు పందెం 100, 200, 400, 800, 1500 మీటర్ల మరియు రిలే పరుగు పందెం నందు పాల్గొని 60 జాతీయ అంతర్జాతీయ పరుగు పందెం పథకములుసాధించిన సందర్భంగా యాతం నాగబాబు ను, బిక్కిన విశ్వేశ్వరరావు గారు, గోరకపూడి చిన్నయ్య దొర, అభినందించారు. యాతం నాగబాబు కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు సబ్ యూనిట్ ఆఫీసర్‌గా పనిచేస్తూ వున్నారు. మరిన్ని పథకాలు సాంధించాలని, ఇలాంటి వారు దేశానికీ చాలా గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరారావు, పెద్దపురం నియోజక వర్గ ఇంచార్జ్ కొక్కిలి గంగరాజు, గోరకపూడి చిన్నయ్య దొర గారు, సామర్లకోట పట్టణ అధ్యక్షులు పుప్పాల నాగ గోవిందు, మరియు బిజెపి సీనియర్ నాయకులు సుంకవిల్లి బాపిరాజు, వల్లూరి బుల్లియ్య, కూనం శెట్టి అర్జునుడు, మరియు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోలాహలంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పోటీలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోటలో భీమేశ్వర రైతు కమిటీ, వల్లూరి సత్యేంద్ర ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి యడ్ల పరుగు పోటీలు నిర్వహించారు. సీనియర్ జూనియర్ విభాగాల్లో జరిగిన పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి ఎడ్ల రైతులు భారీగా తరలివచ్చారు. ఎడ్ల పరుగు పోటీలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎడ్ల పరుగు పోటీలు భారతీయ సంస్కృతికి అత్యంత ప్రధానమన్నారు. దివంగత యువనేత వల్లూరి సత్యేంద్రప్రసాద్ యడ్ల పరుగు పోటీల నిర్వహణ కు ఎనలేని సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆయన స్ఫూర్తితో ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. వల్లూరి దొరబాబు, కుమార్ స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ ఎడ్ల పరుగు పోటీల ఫస్ట్ ప్రైజ్ మరియు థర్డ్ ప్రైస్ గుమ్మిలేరుకు చెందిన కోరా శృతి చౌదరి, సెకండ్ ప్రైజ్ అనకాపల్లికి చెందిన పర్వన్ నాయుడు ఎడ్ల జతలు గెలుచుకున్నాయి. జిల్లా నలుమూలల నుండి రైతులు ప్రజలు తరలివచ్చారు.

# కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో పిజిఆర్ఎస్ కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 24న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం...

– పివి రావు మాల మహానాడు పండు అశోక్ కుమార్



పిఠాపురం,మేజర్న్యూస్: ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని, వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టడాన్ని ఖండిస్తున్నామని పివి రావు మాల మహానాడు పండు అశోక్ కుమార్ అన్నారు. స్థానిక సూర్యారాయ గ్రంథాలయ హాలు నందు దళిత సంఘాలతో సమావేశం నిర్వహించారు.గొల్లప్రోలు మండలం చేబ్రోలులో గల స్థానిక ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇంటివద్దకు వెళ్లి వినతిపత్రం ఇచ్చేందుకు సమావేశంలో నిర్ణయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని వెళ్లకుండా అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పండు సుకుమార్ మీడియాతో మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతున్న తమను అడ్డుకోవడం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిరంకుశంగా అతి దారుణంగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బిల్లును వెనక్కి తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.


# భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద రాజకీయాలకి వ్యతిరేకంగా పోరాడాలి

**- ఏపీ ఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు**



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం నశించాలి అంటూ దిక్కులు పెక్కటిల్లెల నినదీస్తూ ఉరికొయ్యను ముద్దాడి, భారతదేశ ప్రజల స్వతంత్రం కోసం తమ ప్రాణాలను తనుప్రియంగా అర్పించిన సాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని సామర్లకోట టౌన్‌లో అమ్మనమ్మ అపార్ట్మెంట్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య, ప్రగతిల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్ గురు,సుఖదేవ్‌ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపీ ఆర్‌సిఎస్ జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు అధ్యక్షతన సభ నిర్వహించగా ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు , ఏఐఎఫ్ టు యు జిల్లా నాయకులు డినారాయణమూర్తి, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ ఏసు, ఏపీ ఆర్‌సిఎస్ నాయకులు డి సురేష్‌లు వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత ప్రజల విముక్తి కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు నూనుగు మీసాల వయసులో దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడి తమ ప్రాణాలను స్వతంత్ర ఉద్యమాన్ని రగిలించడం కోసం బలిదానం చేశారని, వారి త్యాగం ఎనలేనిదని కొనియాడారు. స్వతంత్ర పోరాటంలో సిక్కు సాంప్రదాయానికి వ్యతిరేకంగా తన గడ్డం తీసి మతాలకు అతీతంగా విముక్తి పోరాటమే ధ్యేయంగా పోరాడారన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజల్ని అసలు సమస్యల నుండి అక్కతో పట్టిస్తున్నారని విమర్శించారు. మెజార్టీ, మైనార్టీ అంటూ మతాల మధ్య వైరుధ్యాలను పెంచి ప్రజల మధ్య అగాధం సృష్టిస్తున్నారన్నారు. నిరుద్యోగం, అధిక ధరలు, రోజురోజుకీ పెరిగిపోతున్నాయి అన్నారు. రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రైవేటీకరణ పేరుతో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ఆర్ఎస్ఎస్ వారసత్వాన్ని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ అందుపుచ్చుకొని మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజలను అసలైన సమస్యల నుండి పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అడవిలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని పొట్లల్లో అడవిలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగా జరుగుతున్న హింసను (ఆపరేషన్ కగర్) తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.పీడిత ,తాడిత ప్రజలు కుల,మతాలకి అతీతంగా భగత్ సింగ్ పోరాటస్ఫూర్తితో మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు దేశెట్టి సురేష్, జాను, అనుష్క, దుర్గ భవాని, శాంతి తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రక్తాదాన శిబిరం




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సామర్లకోట భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బాలం హరిబాబు చల్లా మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు ప్రారంభించారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ 49 వ సారి రక్తదానం చేశారు ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల వంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని మనం చేసే రక్తదానం మరొకరి ప్రాణం నిలబెడుతుందని చెప్పారు.

మామిడి కృష్ణ (వైజాగ్) 40 వ సారి రక్తదానం చేశారు. రక్తదానం క్యాంపెయిన్ విజయవంతానికి డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం చేస్తున్న కృషి అభినందనీయమని రోటరి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కామరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ టియు మండల ప్రధాన కార్యదర్శి నరవ సురేష్, బాలం శ్రీనివాస్, టి నాగమణి, కరణం గోవిందరాజు, బాలం సత్తిబాబు, తుంపాల శ్రీనివాస్, కరణం ఏడుకొండలు, యువరాజు, బత్తుల బాలాజీ, బాలం ప్రవీణ్, అక్షయ్, హమాలీస్ నాయకులు అప్పలరాజు, సోమేశ్, ఐటీ వీరబాబు, యూ సత్య, నిహారిక పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే అవకాశం

**- గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలకు స్వస్తి పలుకుతాం**
**- పారదర్శకతే మా ప్రభుత్వ విధానం**
**- మంత్రి కందుల దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే అవకాశం కల్పిస్తామనిగత ప్రభుత్వంలో చేసిన అరాచకాలకు స్వస్తి పలుకుతాం అని ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతే మా ప్రభుత్వ విధానం అని దానికి అనుగుణంగా అధికారులు అందరూ పని చేయాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మార్చి 23వ తేదీ ఆదివారం పెరవలి మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పెరవలి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమావేశానికి విచ్చేసిన అధికారులకు పలు సూచనలు చేశారు. కోటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అధికారులకు స్వేచ్ఛగా పని చేసుకునే అవకాశం కల్పించామన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పనిచేయాలని తాము అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుండి చెప్తున్నామని అదే బాటలో పయనిస్తూ ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి అని అధికారులను కోరారు.

గ్రామస్థాయిలో సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసన మండల సభ్యులు వంక రవీంద్రనాథ్, పెరవలి మండలం ప్రజాపరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజన కిచ్చు, మండల ప్రత్యేక అధికారి సునీల్ వినయ్, ఇంచార్జ్ ఎంపీడీవో సిహెచ్ వెంకటరమణ, తాసిల్దార్ డి అచ్యుతకుమారి, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# పనిభారం తగ్గించాలని సెక్రటరీలు వినతి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులకు రోజురోజుకు పనిభారం పెరుగుతుందని, దీనితో మానసిక ఒత్తిడులకు గురవుతూ తీవ్ర అనారోగ్య సమస్యలకు గురి కావలసి వస్తుందని, పెద్దాపురం మండల పరిధిలో గలపంచాయతీ కార్యదర్శులు ఆదివారం ఎంపిడిఓ డి.శ్రీలలితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ దృష్టికి, రాష్ట్ర పంచాయతీరాజ్ సంఘం నాయకులు ఇదే విషయంపై విన్నవించడం జరిగిందని, పంచాయతీలలో రెగ్యులర్‌గా విధులు నిర్వహించవలసిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, లైసెన్స్ ఫీజులు, లీజులు, వేలంపాటలు, ఇతర పన్నుల వసూళ్ళు చేపట్టడంతో పాటు, గ్రామ పంచాయతీల ద్వారా పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, వీధిలైట్లు, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,ఇవి కాకుండా ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా సుమారు 15రకాలసర్వేలు యాప్‌ల ద్వారా చేయడం చాలా భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మిస్సింగ్ సిటిజన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, పీ4 సర్వే, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ సర్వే, వర్క్ ఫ్రం హోం, పిఎసిఎస్, చైల్డ్ ఆధార్, విలేజ్ ప్రొఫైల్ వంటి ఎన్నో సర్వేలు ఇంటింటికి వెళ్ళి, ఆన్‌లైన్‌లో చేయడం కష్టసాధ్యంగా ఉందని, కావున తమకు పనిభారం తగ్గించాలని వారు కోరారు.

ఈకార్యక్రమంలోఇఓ&పిఆర్‌డిబి.వి.వి.రమణ,నక్కా సత్యనారాయణ మూర్తి, సత్య నారాయణరెడ్డి,వి.శ్రీనివాసరావు, అన్నపూర్ణ, బషీర్, ప్రసాద్, ఫణికుమార్,త్సలికి దొరబాబు, ఈశ్వరరావు, సుభాని, భార్గవ్, పలువురు పంచాయతీ సెక్రటరీలు, పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- ఎంపిపి పెంకే సత్యవతి**




**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం ఎండాకాలం దృష్ట్యా మండల పరిధిలో గల అన్ని పంచాయతీలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపిపి పెంకే సత్యవతి అన్నారు. ఆదివారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ డి.శ్రీలలిత అధ్యక్షతన మండలపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి పెంకే సత్యవతి మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని, అలాగే పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె అధికారులకు సూచించారు. తహశీల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ అంశాలపై వివరించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల యొక్క ప్రగతి నివేదికలతో పాటు ప్రస్తుతం చేపడుతున్న సంక్షేమ పథకాలపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పలు సమస్యలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

**- పాల్గొన్న భక్తులు**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో వేద పండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి,శంకరశాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.